క్లుప్తంగా

ఎన్‌ఎంఎంఎస్‌కు నవ్యశ్రీ ఎంపిక

దుగ్గొండి: గత నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ టెస్టులో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని భట్టు నవ్యశ్రీ ఎంపికకైనట్లు హెచ్‌ఎం ఎలగొండ రామస్వామి శనివారం తెలిపారు. నవ్యశ్రీని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యక్తి అరెస్ట్

నర్సంపేట రూరల్ : అక్రమంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మాధన్నపేట రో డ్డులో ఎక్సైజ్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా మండలంలోని బుచ్చినాయక్ తండాకు చెందిన అజ్మీరా చందు ద్విచక్రవాహనంపై అక్రమంగా గుడుంబాను తరలిస్తుండగా ప ట్టుకొని పరిశీలించారు. అందులో ఆరు లీటర్ల గుడుంబా లభ్యం కావడంతో గుడుంబాను, ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి చందును అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ ఆవిర్భావ సభ వాయిదా



నర్సంపేట : హైదరాబాద్‌లో ఈనెల 12న తలపెట్టిన నూతన రాజకీయ పార్టీ బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభను అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు పార్టీ తెలంగాణ రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ జన్ను సాంబయ్య తెలిపారు. పట్టణంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు సమీకరించి బహుజన్ రాజ్యాధికార ఆవిర్భావ సభను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కో–కన్వీనర్ బుర్రి సాగర్, అంకేశ్వర రమేశ్, శ్రీరాముల పైడి, తనుగుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

టీ షర్టుల అందజేత



చెన్నారావుపేట: మండల కేంద్రంలోని చెన్నారావుపేట కళాబృందం సభ్యులకు ఇదే గ్రామానికి చెందిన మేకల నర్సయ్య–యాకమ్మల జ్ఞాపకార్థం వారి మనుమలు మేకల రాజు, నాదెండ్ల హరీష్, రాకేష్‌లు శనివారం 20 టీ షర్టులు అందజేశారు. కార్యక్రమంలో కుల పెద్దలు మేకల నర్సయ్య, ఎల్లస్వామి, సాంబయ్య, కళాకారులు మేకల రాజు, సుంకరి రాజు, శ్రీధర్, దయాకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

దుగ్గొండి : మండలంలోని మల్లంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని పదో తరగతి విద్యార్థులకు ఎస్ఆర్ఐ అనిల్ కూర్మాచలం పుట్టినరోజు సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పరీక్ష ప్యాడ్‌లు పెన్నులను శనివారం పంపిణీ చేశారు. విద్యాసాగర్, మోహన్‌రావు, బాలకృష్ణ, వినయ్, చాంద్ పాష, ఏబీఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

భద్రారెడ్డి మృతి ఉద్యమానికి తీరని లోటు



భద్రారెడ్డి(ఫైల్)

చెన్నారావుపేట: సీపీఐ సీనియర్ నాయకుడు కూతురు భద్రారెడ్డి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేశ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన భద్రారెడ్డి శనివారం అనా రోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహంపై పూలమాల, ఎర్రజెండాను వేసి నివాళులర్పి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రారెడ్డి ఆశయాల కోసం ప్రతి నాయకుడు పనిచేయాలన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, సభ్యులు గోవర్ధన్, నర్సింహ, సారయ్య, కట్టయ్య, సమ్మయ్య, వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ ఉన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

రాయపర్తి : మండలంలోని కొండూరు మత్స్య పారిశ్రామిక సంఘం యూత్ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు అండగా ఉంటామన్నారు. అనంతరం బురహాన్‌పల్లిలో ఇటీవల మృతిచెందిన రాములు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి బియ్యం, ఆయిల్‌క్యాన్‌ను అందించినట్లు చెప్పారు. మండల ప్రధాన కార్యదర్శి మధు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, రవీందర్‌రెడ్డి, ఉపేందర్, కుమార్, ఎండీ షేహ రాజ్‌పాషా, హరీష్, ప్రశాంత్ ఉన్నారు.

సమాజంలో స్త్రీల పాత్ర కీలకం

సమాజంలో స్త్రీల పాత్ర కీలకమని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో పలువురు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో కూడా స్త్రీ ఒక కూతురుగా, సహధర్మచారిణిగా, తల్లిగా, తన పిల్లలకు మార్గ నిర్దేశ్యం చేస్తూ వీరులుగా తయారు చేయవచ్చన్నారు. నేటి తరం విద్యార్థులు సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలకు మగ్గం, టైలరింగ్ శిక్షణ తీసుకుంటున్న వారికి పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో మహిళా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వర్ధన్నపేట: బాలవికాస కార్యాలయంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



సంగెం : మాతృమూర్తులకు పాద పూజ చేస్తున్న విద్యార్థులు



నర్సంపేట : మాట్లాడుతున్న పూలక్క



మాట్లాడుతున్న జైలర్ లక్ష్మీశ్రుతి



నర్సంపేట: మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై అరుణ్



గీసుకొండలో కేక్ కట్ చేస్తున్న వధువు, మహిళలు



పర్వతగిరి: మహిళలను సన్మానిస్తున్న పేరెంట్స్ కమిటీ చైర్మన్



నర్సంపేట : కేక్ కట్ చేస్తున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకురాళ్లు



నెక్కొండ : మహిళా జీపీ కార్మికులను సన్మానించిన రంజిత్‌రెడ్డి, తదితరులు



దుగ్గొండి: మహిళా కానిస్టేబుళ్లు, ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎస్సై



నర్సంపేట : మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు



నర్సంపేట రూరల్ : బిట్స్ కళాశాలలో ఆర్డీఓ ఉమారాణిని సన్మానిస్తున యాజమాన్యం



రాయపర్తి : కేక్‌కట్ చేస్తున్న హెచ్‌ఎం, టీచర్లు



చెన్నారావుపేట : కేక్ కట్ చేస్తున్న స్కూల్ టీచర్లు



నర్సంపేట : మహిళలను సన్మానిస్తున్న శ్రీనివాస్

పార్టీకి సేవ చేస్తే సస్పెండ్ చేస్తారా?

- వ్యతిరేకంగా పని చేస్తే నిరూపించండి
- ఇద్దరు నాయకుల సస్పెన్షన్ చెల్లదు
- మండల కాంగ్రెస్ నాయకులు

గీసుకొండ: మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్‌కుమార్, అల్లం మర్రెడ్డిలను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మండల నాయకులు చేసిన ప్రకటన చెల్లదని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పేదలకు సేవ చేయడమే వారు చేసిన నేరమా అని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. శనివారం మండలంలోని కొమ్మాలలో రాజ్‌కుమార్, మర్రెడ్డిల సస్పెన్షన్ చెల్లదంటూ, వారికి మద్దతుగా పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, వారి అభిమానులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాడ కొమురారెడ్డి, తుమ్మనపెల్లి శ్రీనివాస్‌లు పార్టీలో వర్గాలను పోషిస్తూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చెప్పుడు మాటలు వినకుండా వాస్తవాలను గ్రహించాలని, అయనకు వ్యతిరేకంగా తాము పని చేస్తున్నట్లు వక్రీకరిస్తున్నారని అన్నారు. ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా సస్పెండ్ చేయడం ఏమిటని, మండల పార్టీకి ఆ అధికారం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పరిస్థితిని అర్థం చేసుకుని చెప్పుడు మాటలు చెప్పే వారిని నమ్మొద్దన్నారు. తాము కాంగ్రెస్‌లోనే ఉండి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతామన్నారు. తమ మద్దతు రాజ్‌కుమార్, మర్రెడ్డిలకు పూర్తిగా ఉంటుందని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్, మాజీ సర్పంచ్‌లు దొడు బాబు, బేతినేని నర్సింగరావు, మండల వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్‌లు వీరన్న, రాజు, కొమురయ్య, నాయకులు జిన్నారపు రాజేశ్, గడ్డమీది కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చర్చకు సిద్ధంగా ఉన్నాం..

వర్ధన్నపేట : కోనారెడ్డి చెరువు ఆక్రమణకు గురైందన్న అంశంపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు సవాల్ విసిరారు. శనివారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తాము ఇటీవల చేసిన ఆరోపణల్లో భాగంగా ఆర్టీఐ ద్వారా తహసీల్దార్ కార్యాలయం నుంచి సమాచారం తీసుకోవడం జరిగిందన్నారు. మత్తడి భాగంలో ఆక్రమణకు గురైందని, అదే విధంగా కోనారెడ్డి చెరువు నుంచి రహదారి ఆక్రమణకు గురైందన్నారు. ఇందుకు సంబంధించిన కాపీలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు గుజ్జ గోపాల్‌రావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, సారంగపాణి, ఎండీ అజీం, తిరుపతి సురేష్, శ్రీనివాస్, రాజు, నర్సయ్య, సంపత్, రాజశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.



ఆర్టీఐ ప్రతులను విడుదల చేస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

నర్సంపేట : పట్టణంలోని 15వ వార్డుకు చెందిన చిలువేరు సత్యనారాయణ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు. అలాగే బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకట నారాయణగౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఆర్థికసాయం

సంగెం : మండల కేంద్రానికి చెందిన గుండేటి భాస్కర్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేదైన భాస్కర్ కుటుంబానికి గ్రామానికి చెందిన మునుకుంట్ల రవి రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు. దాతల సహకారంతో 1 క్వింటా సన్న బియ్యంను అందజేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను బీజేపీ రాష్ట్ర నాయకులు పగడాల కాళీప్రసాదరావు శనివారం పరామర్శించారు. మండలంలోని కాపులకనిపర్తిలో ఇటీవల మృతి చెందిన సదిరం ఉషారాణి కుటుంబాన్ని, తిమ్మాపురం గ్రామానికి చెందిన రాములు గాయపడగా అతన్ని శనివారం పరామర్శించారు.

రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



దుగ్గొండి: పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న మహిళా కౌలు రైతు కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని మ హ్మదాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు గంధం లక్ష్మి ఈనెల 3న అప్పుల బాధతో పురుగుల మందుతాగి ఆ త్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబ సభ్యులను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర బాధ్యులు శనివారం పరామర్శించారు. ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ య్య, మండల కార్యదర్శి మోహన్‌రావు, జిల్లా నాయకుడు రాజేశ్వర్‌రావు ఉన్నారు.

ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సౌకర్యం

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురంలోని పల్లె దవాఖానకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో శనివారం విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెదవాఖానకు విద్యుత్ సౌకర్యం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఒక్కరోజులో ఏర్పాటు చేసేలా విద్యుత్ అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే గ్రామ ప్రజలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షుడు కల్లెపు రాజశేఖర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రాములు, మాజి ఉప సర్పంచ్ నర్సింహరాములు, తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు ప్రారంభం

దుగ్గొండి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల దాహార్తి తీర్చడానికి బాలవికాస సంస్థ రూ. 50 వేలతో బోర్ వేయించి చేతి పంపు బిగించారు. ఈమేరకు చేతిపంపును హెచ్‌ఎం రామస్వామి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కోసం అడిగిన వెంటనే బోర్ వేయించిన బాల వికాస సంస్థ ఫౌండర్ బాలథెరిస్సాకు కృతజ్ఞతలు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

సంగెం : స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం కాట్రపల్లి, వెంకటాపూర్, కుంటపల్లి గ్రామాల్లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హతకలిగిన పేద వారికి అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాదవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు రమేష్, కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

స్వేరోస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వినయ్



చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లికి చెందిన చిలపాక వినయ్‌ను స్వేరోస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు జిల్లా కన్వీనర్ చేతల్లా సదానందం, కో కన్వీనర్ పుల్లా కిషన్, రాష్ట్ర ఈసీ మెంబర్ మారపెల్లి మనోజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పరిధిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు 33 మందికి రూ.8.87 లక్షలు, 21 మందికి రూ.21 లక్షల 2 వేలు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఓసీ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 60 మందికి రూ. 2.39 కోట్లు, సీఎం ఆర్ఎఫ్ ద్వారా 1500 చెక్కులు సుమారు రూ.5.28 కోట్లు ఇప్పటి వరకు నియోజకవర్గంలో అందించడం జరిగిందన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని జమాల్‌పురంలో శనివారం జిల్లా పరిషత్ సీఈఓ శ్రీరాంరెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులకు విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

పోలీస్‌స్టేషన్లకు చేరిన టెన్త్ ప్రశ్నపత్రాలు

సంగెం : పదో తరగతి ప్రశ్న పత్రాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. శనివారం సంగెం, పర్వతగిరి ఎంఈఓలు రాము, గాయపు లింగారెడ్డిలు ప్రశ్న పత్రాలు రెండో సెట్‌ను తీసుకుని వచ్చి ట్రంక్ పెట్టెల్లో ఉంచి సీల్ వేసి స్టేషన్‌లో భద్రపరిచారు. సంగెంలో 139 మంది, గవిచర్లలో 231 మంది మొత్తం 370 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. సీఎస్‌లు ఝాన్సీలక్ష్మి, ప్రద్యు మ్న, డీఓలు విక్రమ్‌కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : స్థానిక పోలీస్ స్టేషన్‌కు పదో తరగతి పరీక్షా ప్రశ్నపత్రాలు సెట్ –2 శనివారం చేరుకున్నాయి. స్టేషన్ హౌస్ ఆఫీసర్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో భద్రపరిచారు. కార్యక్రమంలో ఎస్సై రాజేష్‌రెడ్డి, ఏఎస్సై లక్ష్మణమూర్తి, హెడ్‌కానిస్టేబుల్ ఎల్లయ్య, వెంకటరామం, రూట్ ఆఫీసర్ కొర్ర సారయ్య, మోహన్‌రావు, చీఫ్ కస్టోడియన్‌లు పాపమ్మ, వెంకటరామం, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నపత్రాలు

జాతరకు ప్రభబండి కడుతున్నాం

గీసుకొండ: కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు తమ పార్టీ నుంచి ప్రభ బండిని కడుతున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు స్పష్టం చేశారు. శనివారం వారు ఆలయం వద్ద సమావేశమై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నేతృత్వంలో కొమ్మాల స్టేజి వద్ద ప్రభను కట్టి జాతరకు తరలిస్తామన్నారు. పోలీసు అధికారులు అన్ని నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్ని పార్టీల ప్రభలను కేటాయించిన సమయానికి జాతరకు పంపించాలని, ఏకపక్షంగా వ్యవహరించవద్దని వారు కోరారు. బీఆర్ఎస్ నాయకులు పోలీసు ధర్మారావు, బోడకుంట్ల ప్రకాశ్, జయపాల్‌రెడ్డి, శ్రీకాంత్, మురళి, నాగేశ్వర్‌రావు, లెనిన్, అజర్, రఘు తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాల ఆలయం వద్ద సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు

మెగా లోక్‌అదాలత్‌లో 708 కేసులు పరిష్కారం

నర్సంపేట రూరల్: మెగా లోక్ అదాలత్‌లో 708 కేసులు పరిష్కారమైనట్లు సబ్ కోర్టు జడ్జి ప్రదీప్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బీవీవీ చంద్రప్రసన్న, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. కక్షిదారులు రాజీపడడంతో 54 కేసులను పరిష్కరించారు. అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన 10 కేసుల్లో 34,000, ఎక్సైజ్ శాఖ సంబంధించిన 13 కేసుల్లో రూ.65,000, పిటి కేసులకు సంబంధించి 621 కేసుల్లో రూ.6,80,150, బ్యాంకులకు సంబంధించిన 10 కేసుల్లో 1,081,172 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



కేసులను పరిష్కరిస్తున్న జడ్జిలు